# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 05 / సంచిక : 7 / ఫిబ్రవరి - 2018 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

# అమ్మ ప్రేమకు ప్రతిరూపంగా...
# బాల్యమంతా భద్రంగా...



- నవమాసాలు సేవలందిస్తుంది
- శిశువు మొదలుకొని బాల్యం వరకు తోడుగా వుంటుంది.
- గర్భిణులకు పూర్తి సేవలు ఉచితంగా అందిస్తుంది.

## మాతృసేవా పథకం




**అదో అందమైన చిన్నపిల్లల విభాగం వార్డు చుట్టూ గోడలకు చిరునవ్వులొలికించే చిన్నపిల్లల చిత్రాలు... ఆ విశాల భవనంలో బోసినవ్వులొలుకుతున్న నవజాత శిశువులను ఆప్యాయంగా స్పృశిస్తున్న తల్లులు... తెల్లటి వస్త్రధారణలో మోముపై చిరునవ్వులు చిందిస్తూ అటూ ఇటూ తిరుగాడుతున్న నర్సింగ్ సిబ్బంది... ఎప్పుడూ అందుబాటులో ఉన్న సీనియర్ వైద్యులు... ఇలా ఆ విభాగమంతా ఒక హాస్పిటల్ వాతావరణంలా కాక అభిమానం పంచే ఆత్మీయుల సంరక్షణలో ఉన్నట్లుగా వుంది.**

**ఈ సేవలు వెనుక ఓ మహావ్యక్తి శ్రమ, కృషి వున్నాయి. ఒక మాటలో చెప్పాలంటే "అందరికీ ఆరోగ్యం" ఆ పొందే ఆరోగ్యం ఆర్థిక భారం లేనిదిగా వుండాలని విశ్వసించి.. వైద్య సేవలను కొన్ని విభాగాలలో ఉచితంగా అందిస్తున్న ఆ మహా వ్యక్తి ఎవరో కాదు.. నారాయణ వైద్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు గౌ॥ మంత్రివర్యులు డా॥ పొంగూరు నారాయణ గారు.**

### ఇది అక్షర సత్యం

స్త్రీ జీవితంలో గర్భందాల్చడం గుర్తుండిపోయే ఒక తీపి జ్ఞాపకం. నవ మాసాలు మోసి బిడ్డకు జన్మనిచ్చినప్పుడు ఆ స్త్రీ కళ్లల్లో కనిపించే ఆనందం వేరెప్పుడూ కనిపించదనే చెప్పాలి. అంతటి అపురూపమైన కర్తవ్యాన్ని సంతోషకర క్షణాలను గత సంవత్సర కాలంగా ఎంతో మంది మదిలో పదిలం చేసి.. వారి ఆనందానికి వారధిలా... భవిష్యత్తులోనూ అమ్మకాబోయే మహిళల ఆరోగ్యరక్షణలో మార్గదర్శిలా తోడుగా నడుస్తుంది. నారాయణ హాస్పిటల్‌లోని విభాగమైన మాతృసేవా పథకం.

**మాతృసేవా పథకం** అతివలకు అండగా... శిశువు మొదలుకొని బాల్యం వరకు తోడుగా... కుటుంబానికి ఆర్థిక బరోసా కలిగించే గొప్ప నేస్తం ఈ పథకం. చిన్న సేవగా అవతరించి నేడు నగరం, జిల్లా, రాష్ట్రం ఇలా విస్తృతంగా విస్తరించి పురుడుపోసే పెద్దమ్మలా అందరి ప్రశంసలు అందుకుంటుంది. సాంకేతికంగా కానీ వైద్య సేవలందించే దిశగా కానీ, ఉత్తమ ప్రమాణాలు పాటించే గొప్ప వ్యవస్థ నారాయణ హాస్పిటల్ సొంతం అంతటి గొప్ప వ్యవస్థ నుండి పురుడు పోసుకున్నదే మాతృసేవా పథకం.

## ప్రతిభతో సత్తాచాటిన విద్యార్థులు... నర్సింగ్ విద్యతో అందుకున్న పురస్కారం...

- పట్టభద్రుల దినోత్సవం
- ఉత్తమ పురస్కారాల ప్రధానం
- నర్సింగ్ కళాశాల 12వ వార్షికోత్సవం
- రీసెర్చ్‌కు సంబంధించిన పలు ప్రాజెక్టులపై పూర్తి అవగాహన

నారాయణ నర్సింగ్ కళాశాల 12వ పట్టభద్రుల దినోత్సవము మరియు కళాశాల వార్షికోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డా॥ రామకృష్ణన్ MAE, ICMR శాస్త్రవేత్త, సాంక్రమిక రోగ విజ్ఞాన విభాగం, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసెర్చ్‌కి సంబంధించి ప్రసంగించారు. అలాగే రీసెర్చ్‌కి సంబంధించిన వివిధ ప్రాజెక్టుల గురించి తెలియజేశారు. అనంతరం ఉత్తమ పురస్కారాలు సాధించిన విద్యార్థులకు మెడల్స్‌ను అందించారు. అనంతరం ఎంఎస్‌సీ నర్సింగ్‌లో మొదటి సంవత్సరంలో 2వ, 3వ ర్యాంకులు, ద్వితీయ సంవత్సరంలో 4వ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెడల్స్ బహుకరించారు.




అనంతరం కల్చరల్ ప్రోగ్రామ్స్ మరియు ఉత్తమ విద్యార్థులకు సర్టిఫికేట్ల ప్రదానం జరిగింది.

ఈ కార్యక్రమంలో నారాయణ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఎస్. ఇందిర గారు, నారాయణ మెడికల్ కళాశాల అకడమిక్ కో-ఆర్డినేటర్ డా॥ సర్వేపల్లి విజయకుమార్ గారు, నారాయణ హాస్పిటల్ సీఈవో డా॥ విజయమోహన్ రెడ్డి గారు, నారాయణ నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి గారు, శ్రీనారాయణ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జయంతి గారు, వైస్ ప్రిన్సిపాల్ వనజకుమారి గారు, ప్రిన్సిపాల్ కల్పన గార్లు ఇంకా ఇతర అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

2వ పేజీలో... నీకంటూ ఒక వ్యాపకం ఎంచుకో... కొత్త బలగం
3వ పేజీలో... మాతృసేవా పథకం న్యూరో విభాగంలో సాంకేతిక విప్లవం
4వ పేజీలో... స్పందన ప్రశ్నా - సమాధానం
5వ పేజీలో... గ్లకోమా గురించి తెలుసుకుందాం
6వ పేజీలో... వైద్య ఆచార్య సంక్షిప్త సమాచారం

# నారాయణ హాస్పిటల్‌లో మరో అరుదైన శస్త్రచికిత్స

**శస్త్ర విజయం**

శ్రీను (28) అనే యువకుడు 3 నెలల క్రితం పురుగుల మందు త్రాగి తన ప్రాణం తీసుకోవాలని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు, వెంటనే అతనిని వారి కుటుంబ సభ్యులు నారాయణ హాస్పిటల్‌కు తీసుకురావడం జరిగింది. హాస్పిటల్‌లో అతనికి చికిత్స చేసి ప్రాణాలు కాపాడి ఇంటికి పంపడం జరిగింది. ఇది జరిగిన నెల రోజుల తర్వాత శ్రీనుకు శ్వాస తీసుకోవడంలో చాలా కష్టంగా ఉండడం మొదలైంది. ఒక రోజు రాత్రి తీవ్రమైన ఇబ్బందితో నారాయణ హాస్పిటల్‌కు వచ్చాడు. చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగంలోని డా॥ లోకేష్ గారు శ్వాసకోశ పూడిక (ట్రకియల్ స్టెనోసిస్) గా గుర్తించి ఎమర్జెన్సీ ట్రకియాస్టమి నిర్వహించారు. ఎండోస్కోపి మరియు సీటీ స్కాన్ పరీక్షలలో ఆ పూడిక దాదాపు 45 మి.మీ గా గుర్తించారు. దీనికి ఖచ్చితమైన చికిత్స కేవలం మహానగరాల్లో ఎంతో ఖర్చు పెట్టుకుంటే గానీ దొరకదు. కానీ వారికి అంత ఆర్థిక స్థోమత లేదు. అయినప్పటికీ నారాయణ ఈఎన్‌టీ విభాగం వైద్యులు వారి పరిస్థితిని అర్థం చేసుకుని ఎలాగైనా శ్రీనుని కాపాడాలని నిర్ణయించుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యుల అనుమతితో శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసి ఈ శస్త్రచికిత్స జరిగే సమయంలో పరిశీలించిన వేలూరు సి.ఎమ్.సి వైద్యులు డా॥ సురేష్‌మణి గారు నారాయణ హాస్పిటల్ వైద్యులు డా॥ లోకేష్ మరియు వారి బృందాన్ని అభినందించారు.





ఆపరేషన్ గురించి నారాయణ హాస్పిటల్ ఈఎన్‌టీ విభాగాధిపతి డా॥ ఎన్. జనార్ధన్ మరియు ప్రొఫెసర్ వి. కృష్ణ చైతన్య గార్లు మాట్లాడుతూ ఇటువంటి క్లిష్టమైన శ్వాసకోశ ఆపరేషన్‌లు నెల్లూరు మరియు కోస్తా, రాయలసీమలలో చేసే వైద్యులు చాలా అరుదు అని, ఇటువంటి వైద్యం నారాయణ హాస్పిటల్‌లో సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండడం గొప్ప విశేషమని తెలిపారు.



నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. వీరనాగిరెడ్డి గారు మాట్లాడుతూ ఎంతో క్లిష్టమైన ఈ తరహా ఆపరేషన్స్ నేటి యువ వైద్యులకు స్పూర్తిదాయకమని కేవలం నారాయణ హాస్పిటల్ లాంటి Multi disciplinary setup లోనే సాధ్యం అని తెలిపారు.

నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్ మాట్లాడుతూ క్లిష్టమైన ఆపరేషన్లను సైతం విజయవంతంగా నిర్వహిస్తున్న ఈ.ఎన్.టీ విభాగం డాక్టర్ల బృందాన్ని అభినందించారు. అలాగే మెరుగైన వైద్య సేవలు అందించడానికి కావలసిన అత్యాధునిక పరికరాలు ఎంత ఖరీదైనవి అయినా తమకు అందిస్తూ, తమ పూర్తి సహకారాన్ని అందిస్తున్న నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.



**నారాయణ నర్సింగ్ కళాశాల 12వ పట్టభద్రుల దినోత్సవము మరియు కళాశాల వార్షికోత్సవం సందర్భంగా జ్యోతి ప్రజ్వలన మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కళాశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన**




**దేశంలోనే అగ్రస్థాయి ఎండోక్రైనాలజిస్ట్ & ప్రసిద్ధ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ లైన వైద్య నిపుణులకు.. హార్ధిక స్వాగతం**



డా॥ విజయసారధి
M.D., D.M.
ఎండోక్రైనాలజిస్ట్

దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన ఎండోక్రైనాలజిస్ట్‌గా గుర్తింపు పొంది ఆ విభాగంలో దాదాపు 10 సం॥లు పైగా వైద్యానుభవం తోపాటు ముంబాయిలో (2011సం.) బెస్ట్ రెసిడెంట్ డాక్టర్‌గా అవార్డు మరియు యువ పరిశోధకుడుగా అవార్డును అందుకొన్న వీరి సేవలు ఇపుడు నెల్లూరులోని మా హాస్పిటల్ నందు లభ్యం

పాండిచ్చేరిలోని జిప్మర్ నందు సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో బేరియాట్రిక్ సర్జరీ, ల్యాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు అందించడంలో ప్రత్యేక నైపుణ్యంతోపాటు బెస్ట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్‌గా మన్ననలు పొందుతున్న వీరి సేవలు ఇపుడు నెల్లూరులోని మా హాస్పిటల్ నందు లభ్యం



డా॥ K.S. సంతోష్ ఆనంద్
M.S., M.Ch.
సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్

షుగర్, హార్మోన్ సంబంధిత సమస్యలు, థైరాయిడ్, ఊబకాయం, పిల్లల ఎదుగుదల మొదలగు సమస్యలకు వైద్య సేవలు అందించబడును,

జీర్ణ, ఉదరకోశ వ్యాధులు, పాంక్రియాస్, ల్యాప్రోస్కోపిక్, లివర్ సంబంధిత వ్యాధుల సర్జరీలు మరియు బేరియాట్రిక్ సమస్యలకు చికిత్సలు అందించబడును.

నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్
చింతారెడ్డిపాళెం, నెల్లూరు ఫోన్ : 0861-2355511


## కొత్త బలగం...!

వివిధ ప్రాంతాలనుండి పలు ఆరోగ్య సమస్యలతో వచ్చు వ్యాధి గ్రస్తులకు వైద్య చికిత్సలందించి ఆరోగ్యంగా జీవించేలా... మానసికంగా ఎదిగేలా సంసిద్ధం చేసే నిపుణులైన వైద్య బృందం నారాయణ సొంతం. అదే సంకల్పబలంతో మరెన్నో పరిపుష్టమైన వైద్యసేవలు అందించేందుకు ఆరోగ్యవంతులుగా నిలిపేందుకు విచ్చేసిన వైద్య నిపుణులకు శుభాకాంక్షలు..



డా॥ షేక్. ముషాహిదా
ప్రొఫెసర్
అనస్థీషియా విభాగం



డా॥ హెచ్.ఎ. విజయసారధి
అసోసియేట్ ప్రొఫెసర్
ఎండోక్రైనాలజి విభాగం



డా॥ కె.ఎస్. సంతోష్ ఆనంద్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజి విభాగం

# మాతృసేవా పథకం అందించే సేవలు



**నారాయణ మాతృసేవా పథకం :**

ఈ నారాయణ మాతృసేవా పథకం, నారాయణ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డా॥ పొంగూరు నారాయణ గారి మానస పుత్రిక, ఈ పథకం పేద, మధ్యతరగతి మరియు వివిధ వర్గాల గర్భిణీ స్త్రీలకు ఒక సంజీవని లాంటిది. ఈ పథకాన్ని డా॥ పొంగూరు నారాయణ గారి తల్లిగారైన శ్రీమతి పొంగూరు సుబ్బమ్మ గారు 2016 వ సంవత్సరం డిశెంబర్ నెలలో ప్రారంభించారు. ఈ పథకం నెల్లూరు జిల్లా ప్రజలకే కాకుండా పరిసర జిల్లాల్లోని ప్రజలకు కూడా ఒక వరం లాంటిది. ఈ పథకం ద్వారా గర్భిణీ స్త్రీలు గర్భం దాల్చిన రోజు నుంచి కాన్పు అయ్యే వరకూ ప్రతి దశలో ఉచిత వైద్య సేవలను పొందుతున్నారు. కాన్పు సమయంలో కాన్పు కోసం ఫోన్ చేసిన వారికి అన్ని వసతులతో కూడిన వాహనంలో ఆసుపత్రికి తీసుకొచ్చి, కానుప అయిన తరువాత తిరిగి వారి ఇంటి వద్దకు చేరుస్తున్నారు.

అప్పుడే పుట్టిన పురిటి శిశువు నుంచి 12 సంవత్సరముల వయస్సు వరకూ ఆ బిడ్డకు టీకా వైద్యం, ఇతరత్రా వైద్య సేవలు ఉచితంగా అందించబడతాయి.

ఈ పథకం ద్వారా గర్భం దాల్చిన నాటి నుంచి కాన్పు అయ్యే వరకూ నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో వైద్య పరీక్షలు (బ్లడ్, యూరిన్, అల్ట్రాసౌండ్ స్కానింగ్) నిర్వహించి వైద్యం అందించబడుతుంది. ఇవి మాత్రమే కాకుండా ప్రత్యేకమైనటువంటి టిఫా స్కాన్ ద్వారా తల్లి గర్భంలో ఉండే శిశువుకు ఏమైన అవయవ లోపాలు ఉన్నాయోమో అని ఒక ప్రత్యేక రేడియాలజిస్ట్ నిపుణుని ద్వారా పరీక్షలు నిర్వహించి అందుకు అవసరమైన చికిత్సలు కూడా చేయడం జరుగుతంది.

ఈ పథకం ద్వారా మామూలు కాన్పు మాత్రమే కాకుండా ఆపరేషన్ అవసరమైన వారికి అత్యాధునిక వసతులతో కూడిన ఆపరేషన్ థియేటర్లో సిజేరియన్ శస్త్రచికిత్స చేసి ఒక వేళ రక్తం ఎక్కించవలసిన అవసరం ఉన్న యెడల రక్తంను కూడా ఉచితంగా ఎక్కించి ప్రత్యేక చికిత్స చేయడం జరుగుతుంది.

ఈ పథకం ద్వారా అప్పుడే పుట్టిన అనారోగ్య శిశువులకు ప్రత్యేకమైన యూనిట్‌ను ఏర్పాటు చేసి అందులో సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ల పర్యవేక్షణలో వైద్య చికిత్సలు లభిస్తున్నాయి.

ఈ పథకం ద్వారా కాన్పు అయిన ప్రతి స్త్రీకి బహుమతిగా వెయ్యిరూపాయల నగదును అందించడం జరుగుతంది అలాగే పురిటి బిడ్డకు ఉపయోగపడే పది రకాల వస్తువులు కలిగినటువంటి బేబి హెల్త్‌కిట్‌ను కూడా అందించడం జరుగుతుంది.

ఈ పథకం ద్వారా నెల్లూరు జిల్లా ప్రజలే కాకుండా పరిసర జిల్లాల ప్రజలు కూడా ఈ సదుపాయాల గురించి మంచి అవగాహన కలిగియుండి ఎంతో సంతృప్తిని పొందుతున్నారు. ఎంతో విలువైన ఈ పథకం నెల్లూరు ప్రజలకూ, చుట్టుప్రక్కల జిల్లాల ప్రజలకు ఒక అమూల్యమైన కానుకగా భావిస్తున్నారు.

## మా మనసులో మాట



మాతృసేవా పథకం ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే జిల్లా లోనే కాకుండా ఇతర జిల్లాల నుండి కాన్పు (డెలివరి) కోసం వచ్చిన దాదాపు 6 వేల మందికిపైగా కాన్పులు, మందులు మరియు పరీక్షలు ఉచితంగా అందజేసేందుకు మాకు అన్ని విధాలా సహకరించిన హాస్పిటల్ యాజమాన్యానికి నమస్సులు అలాగే సేవలందించిన డాక్టర్లకు, సిబ్బందికి అభినందనలు.

మొదటి సంవత్సరం పూర్తి చేసుకొని రెండవ వసంతంలోనికి అడుగిడు శుభవేళ ఇంకా మెరుగైన వైద్య సేవలు అంధించేందుకు నారాయణ హాస్పిటల్ ఎప్పుడూ మీకు అంధుబాటులో వుంటుందని తెలియజేస్తూ...

**డా॥ శ్రీరాం సతీష్,** సూపరింటెండెంట్, నారాయణ హాస్పిటల్, నెల్లూరు.



గర్భం దాల్చినది మొదలు వారికి నవమాసాలు నిండి పండెంటి బిడ్డకు జన్మనిచ్చేంతవరకు ఎప్పటికప్పుడు వైద్య పర సూచనలు, సలహాలు అందిస్తూ... మాతృసేవా పథకం ద్వారా ఒక సంవత్సరంలోనే 6 వేలకు పైగా కాన్పులు దిగ్విజయంగా పూర్తిచేశామంటే హాస్పిటల్‌లో అందుబాటులోని ఆధునిక సాంకేతికత, యాజమాన్యం అందిస్తున్న భరోసాయే కారణం. ఇక ముందు కూడా మరింత మెరుగైన సేవలు అంధించేందుకు నారాయణ హాస్పిటల్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలియజేస్తూ... ఒక సంవత్సరం పూర్తిచేసుకొని రెండవ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సహకరించిన సహచరులకు, గైనకాలజీ విభాగ సిబ్బందికి, మాపై విశ్వాసముంచిన ప్రజలకు శుభాకాంక్షలు...

**డా॥ హైమావతి,** గైనకాలజీ విభాగాధిపతి, నారాయణ హాస్పిటల్, నెల్లూరు.

2016వ సం॥ డిసెంబర్‌న పురుడుపోసుకున్న మాతృసేవా పథకం నేడు ఒక యువకునిలా ఉత్సాహంతో సేవలందిస్తున్నదన్నది నిత్య సత్యం. ఎలాగంటే నగరానికే కాదు జిల్లా సరిహద్దులు దాటి ఇతర ప్రాంతవాసులుకూడా నారాయణ వైద్యశాలలో ఈ పథకం ద్వారా అందించే ఉచితవైద్య సేవలకు వరుసకడుతున్నారు. అం దుకు ఒక సంవత్సరంలో హాస్పిటల్ అందించిన వైద్యసేవలే తార్కాణం.

**డా॥ సీతాలక్ష్మి,** గైనకాలజిస్ట్

గర్భిణీ స్త్రీలకు మాతృసేవా పథకం ద్వారా ఉచిత సేవలందిస్తూ వేలమంది మదిలో ప్రత్యేక స్థానాన్ని పొంది... ఎంతో మంది మోములో అంతులేని ఆనందాన్ని కలుగజేసిన ఘనత నారాయణ హాస్పిటల్ దనడంలో అతిశయోక్తి లేదు ఇదే స్ఫూర్తితో ఇక ముందుకూడా ఉచిత సేవలు కొనసాగిస్తామని తెలుపుతూ... ఈ సేవలకు కారకులైన మా యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ...

**డా॥ భువనేశ్వరి,** గైనకాలజిస్ట్

# న్యూరో విభాగంలో సాంకేతిక విప్లవం

## నాడీ వ్యవస్థలో మార్పులు గుర్తించే దృశ్య పరికరం

- న్యూరోవైద్యంలో ఆధునికత
- దృశ్య చిత్రం ద్వారా ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ



ఎన్నో ఆధునికతలకు ఆలంబనై మెట్రోపాలిటన్ నగరాలకు సాటిగా సరికొత్త వైద్య ఆవిష్కారాలు గావిస్తూ దక్షిణ భారతదేశంలో ఒక ప్రత్యేకతను సంతరించుకుని... న్యూరాలజి విభాగం నందు వీడియో EEG ని ఆవిష్కరించి విశిష్ట సేవలందించేందుకు సమాయత్తమైంది నారాయణ హాస్పిటల్.

**ఈ పరికరం యొక్క విశిష్టతలు :**

సాధారణంగా మనుషులలో వచ్చే ఫిట్స్ రెండు రకాలుగా ఉంటాయి. మొదటిది మెదడులో జరిగే ఎలక్ట్రికల్ అసమానతల వల్ల సంభవించేవి. ఇవి చాలా ప్రమాదకరం, ఇలాంటి ఫిట్స్ వచ్చినపుడు మనిషి స్పృహ కోల్పోవడం, తనకు తెలియకుండానే క్రిందపడి పోవడం వలన ప్రమాదాలు జరిగి తలకు, ఇతర శరీర భాగాలకు గాయాలయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. రెండవది మానసిక రుగ్మతల వలన తీవ్రమైన ఆలోచనా ధోరణి వలన, చదువులో లేదా కుటుంబంలో జరిగే పరిణామాలతో ఏర్పడే స్ట్రెస్ వలన సంభవిస్తాయి. ఇవి మొదటి లక్షణాలంత ప్రమాదకరం కాకపోయినా మనిషి ఉన్నట్లుండి అపస్మారక స్థితికి చేరుకోవడానికి కారణాలుగా నిలుస్తాయి. ఇలాంటి పరిస్థితులను క్షుణ్ణంగా, సమగ్రంగా పరీక్షించడానికి అనుభవజ్ఞులైన న్యూరో ఫిజీషియన్ తోపాటు వీడియో EEG పరికరం సహాయం ఎంతో అవసరం. ఈ వీడియో EEG పరికరం ద్వారా పైన పేర్కొనబడిన లక్షణాలను అవి ఫిట్స్ వలన వచ్చిందా లేక మానసిక రుగ్మతల వలన వచ్చిందా అని ఖచ్చితంగా నిర్ధారించడం జరుగుతుంది. ఈ పరీక్షలలో భాగంగా పైన పేర్కొనబడిన లక్షణాలున్న వ్యక్తి తలకు పలు రకాల వైర్లను అమర్చి 24 గంటల పాటు నిరంతర పర్యవేక్షణ జరపడం ద్వారా ఆ లక్షణాలు ఎలాంటివని, నిర్ధారించి తగు వైద్యం అందిస్తారు.

ఇలాంటి సమస్యతో బాధపడుతున్న నెల్లూరు నగరం కోటమిట్టకు చెందిన 10వ తరగతి చదువుతున్న బాలికను ఆమె తల్లిదండ్రులు పొగతోటలోని ఒక వైద్యుడి సలహాతో నారాయణ హాస్పిటల్ లోని ఛీఫ్ న్యూరాలజిస్ట్, హెచ్‌వోడి, ప్రొఫెసర్ డా॥ ఎన్.ఎస్ సంపత్ కుమార్ గారిని సంప్రదించడం జరిగింది.

డాక్టరు ఆ అమ్మాయిని క్షుణ్ణంగా పరీక్షించి, ఆ అమ్మాయిలో కలిగే మార్పులు, లక్షణాలను ఖచ్చితంగా గుర్తించే వీడియో EEG పరీక్ష అవసరమని చెప్పగా అందుకు వారి తల్లిదండ్రులు అంగీకరించి పరీక్షకు సుముఖత తెలుపగా ఆ అమ్మయిని 24 గంటలపాటు నారాయణ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వీడియో EEG ల్యాబ్ నందు పరీక్షించారు.

ఈ అమ్మాయి తరచూ అపస్మారక స్థితిలోనికి వెళ్లడానికి మెదడులో జరిగే ప్రక్రియల కారణంగా వచ్చే ఫిట్స్ కావని, సాధారణంగా చదువు వల్ల లేదా కుటుంబ పరిస్థితుల ప్రభావం వలన వచ్చే రుగ్మతలని నిర్ధారించడం జరిగింది. సమగ్రపరీక్షల అనంతరం తమ కుమార్తెకు వచ్చినది ఫిట్స్ లాంటి వ్యాధి కాదని తెలియజేసినందుకు తల్లిదండ్రులు చాలా సంతోషించారు.

ఫిట్స్ వ్యాధి వలన అమ్మాయిలు భవిష్యత్తులో తీవ్రపరిణామాలు ఎదుర్కొంటారని అంటూ... అలా కాకుండా ముందే తగుజాగ్రత్తలు తీసుకొని ఆధునిక సేవలు పొందితే భద్రమైన జీవితాన్ని గడపవచ్చని ప్రముఖ న్యూరాలజిస్ట్, న్యూరాలజి విభాగాధిపతి డా॥ ఎన్.ఎస్ సంపత్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్ మరియు హాస్పిటల్ సీఈవో డా॥ విజయమోహన్ రెడ్డి గార్లు పాల్గొన్నారు. ఇలాంటి అరుదైన వైద్య సదుపాయాలను నెల్లూరు మరియు పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని హాస్పిటల్ ఏజీఎం భాస్కర్‌రెడ్డి గారు మరియు మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ గార్లు తెలిపారు.

# నా ఉత్సాహానికి వారధి... ఆ "డాక్టరు" గారు





**నాపేరు పూనమల్లి రమణారెడ్డి, నా వయస్సు 82 సంవత్సరాలు, మాది నెల్లూరు జిల్లాలోని ఇందుకూరుపేట గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో నేను మూత్ర వ్యాధి సమస్యకు గురయ్యాను.** వెంటనే నేను నారాయణ హాస్పిటల్ వారి ఉచిత బస్సులో మా ఊరి నుండి నారాయణ హాస్పిటల్ కు వచ్చాను. ఇక్కడి యూరాలజి విభాగం వైద్యులు నాకు అన్ని పరీక్షలు చేసి మూత్రం సరిగా రావడం లేదు అనే సమస్య ఉన్నదని, ఇంకా గుండెకు సంబంధించి రక్తనాళాలు కూడా బ్లాక్ అయి ఉన్నాయని నిర్ధారించారు. ముందుగా గుండెకు సంబంధించి చికిత్స చేయించుకోమని నాకు సలహా ఇచ్చారు. నారాయణ మెడికల్ డైరెక్టర్ డా॥ సుబ్రమణ్యం గారినితో నాకు పరిచయం ఉండడంతో నేను వెళ్లి ఆయనను కలిసాను. ఆయన నన్ను కార్డియోథొరాసిక్ సర్జన్ డా॥ చుండూరు కోదండపాణి రామానుజదాసుడు వద్దకు పంపారు.



డాక్టర్ గారు నాకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, గుండె శస్త్రచికిత్స అవసరమని, డా॥ ఎన్.టి.ఆర్ వైద్య సేవా కార్డు ద్వారా ఆపరేషన్ చేయించుకోమని చెప్పారు. కానీ నాకు ఆరోగ్యశ్రీ కార్డు లేకపోవడంతో డాక్టరు గారి సలహా మేరకు నేను విజయవాడకు వెళ్లి డా॥ ఎన్.టి.ఆర్ వైద్య సేవా ట్రస్టు వారిని కలిసాను. వారు నాకు అనుమతి ఇచ్చారు. అనంతరం నేను డా॥ చుండూరు కోదండపాణి రామానుజదాసుడు గారిని కలిసాను. ముందుగా గుండె ఆపరేషన్ చేయించుకోమని, తరువాత ఆరు నెలలకు మూత్ర సంబంధిత వ్యాధికి చూపించుకోమని చెప్పారు. వయస్సు రీత్యా 82 సంవత్సరాలు ఉన్న నాకు గుండె ఆపరేషన్ అనగానే నేను మా కుటుంబ సభ్యులం భయపడ్డాము. కానీ డాక్టర్ గారు మాకు ఎంతో ధైర్యం చెప్పి నేను ఉన్నానను, నువ్వేం భయపడకు అంటూ మాకు కొండంత అండగా నిలిచి అక్టోబర్ నెలలో నాకు టిష్యూవాల్స్ ఉపయోగించి మైట్రల్ వాల్వ్ రీప్లేస్‌మెంట్‌తో విజయ వంతంగా ఆపరేషన్ చేశారు. ఇప్పుడు నేను చాలా బాగున్నాను. నాకు పునర్జన్మను ప్రసాదించిన డా॥ చుండూరు కోదండపాణి రామానుజ దాసుడు గారికి మరియు వారి బృందానికి నా కృతజ్ఞతలు.

గతంలో నేను వెటరన్ అథ్లెటిక్స్ రన్నింగ్‌లో జాతీయస్థాయిలో 80 కు పైగా బంగారు పతకాలు సాధించాను. అలాగే అంతర్జాతీయ స్థాయిలో అనేక దేశాలలో పాల్గొని మెడల్స్ సాధించాను. అయితే గుండె ఆపరేషన్ తరువాత నేను ఇక పోటీలలో పాల్గొనలేనేమో అని భయపడ్డాను. కానీ డాక్టరు గారు నాకు మళ్లీ పునర్జన్మను ప్రసాదించి తిరిగి అథ్లెటిక్స్‌లో కూడా పాల్గొనేలా చేశారు. తరువాత గోవాలో జరిగిన ఈవెంట్‌లో పాల్గొని పథకం సాధించాను. ఇదంతా డాక్టర్ గారి చలవే... త్వరలో శ్రీలంక, మలేషియా దేశాలలో జరగబోయే వెటరన్ అథ్లెటిక్స్‌లో పాల్గొని పథకాలు సాధించి డా॥ చుండూరు కోదండపాణి రామానుజ దాసుడు గారికి సమర్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## ప్రశ్న - సమాధానం

## పచ్చబొట్టు చెరిగి పో...తుంది




డా॥ ఎ. విజయమోహన్ రావు
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
చర్మవ్యాధుల చికిత్సా విభాగం

**ప్ర : టాట్టూస్ (పచ్చబొట్లు) అంటే ఏమిటి? వీటి వలన మనకు నష్టమేమైనా ఉందా?**

జ : పచ్చబొట్లు (టాట్టూస్) చర్మం మీద వేయించుకునే ఒకరకమైన చిహ్నాలు. దీనిలో వివిధ వర్ణపదార్థాలను సన్నని సూదుల ద్వారా గుచ్చి వేస్తారు. మనుషులలో ఇవి వారివారి అభిరుచులను బట్టి వేయించుకునే గుర్తులు. జంతువులలో వీటిని ఎక్కువగా గుర్తించడానికి వీలుగా పెంచుకునే వారు వేయిస్తారు. టాట్టూ అంటే తెలుగులో మనం పల్లెటూర్లలో చిన్నప్పుడు వేయించుకునే పచ్చబొట్ట లాంటిదన్నమాట. కానీ టాట్టూ అనేది ఇప్పుడు చాలా పెద్ద ఫ్యాషన్ అయిపోయింది.

**ప్ర : ఒక్కసారి టాట్టూ వేయించుకుంటే మళ్లీ చెరిపేయవచ్చా ?**



జ : ఒక్కసారి మనం శరీరం మీద టాట్టూ వేయించుకుంటే కుంటే, కొన్ని రకాల టాట్టూలు చెరిగిపోతాయి, మరికొన్ని రకాల టాట్టూలు చెరిగిపోవు. పచ్చబొట్టు పాతమాట, టాట్టూ అనేది కొత్త బాట. ఈ రోజుల్లో ఇదో వేలంవెర్రి. చేతిమీదా, ఛాతిమీదా, ఒళ్లంతా టాట్టూ వేయించుకుని సంబరపడే వారి సంఖ్య పెరుగుతోంది. ఎవరిష్టం వారిది.

**ప్ర : టాట్టూ ఉన్నప్పుడు ఎం.ఆర్.ఐ స్కాన్ తీసుకోవాలంటే ఏమైనా ఇబ్బందులు వస్తాయా?**

జ : టాట్టూలు ఉన్నపుడు ఎం.ఆర్.ఐ స్కాన్ తీయించుకుంటే ఇబ్బందులు తప్పనిసరిగా వస్తాయన్నది నానుడిలో ఉన్నది. టాట్టూ ఇంకు రేడియేషన్‌కు రియాక్టయి చర్మం వాపులు వస్తాయని చాలామంది భయపడుతుంటారు. దీనిలో కొంత నిజము లేకపోలేదు, గతంలో టాట్టూ ఇంకులో మెర్కురీ వంటి మెటల్స్ ఉండేవని ఒక అభిప్రాయం. కానీ ఈ రోజుల్లో 'ఐరన్ ఆక్సైడ్ సాల్ట్' వంటి సురక్షితమైన పిగ్మెంట్స్ వాడుతున్నారు. ఇవి రియాక్టు కావు. క్లోరినేటెడ్ స్విమ్మింగ్‌పూల్ లోకి వెళ్లడము వలన టాట్టూ కలర్ ఫేడ్ అవుతుందని మరో అపోహ కూడా ఉంది. క్లోరిన్ చర్మం తొలి లేయర్‌లోకి చొచ్చుకొనిపోదు. కాబట్టి కలర్స్ ఫేడ్ కావు.

**ప్ర : టాట్టూస్ ఏమైనా చర్మ వ్యాధులు వస్తాయా?**

జ : టాట్టూస్ కు వాడే పనిముట్లు, సూదులు శుభ్రమైనవిగా ఉండేటట్లు చూసుకోండి లేకుంటే భయంకరమైన అంటువ్యాధులు ప్రబలవచ్చు. కొన్ని రకాల శాశ్వత చర్మ వ్యాధులు కూడా రావచ్చు.

**ప్ర : పచ్చబొట్లు తొలగించుకోవడం ఎలా?**

జ : పచ్చబొట్లు ప్లాస్టిక్‌సర్జరీ ద్వారా కానీ లేదా Q Switched ND - YAG Laser చికిత్స ద్వారా తొలగించుకోవచ్చు.

## వ్యాయామం, జీవన శైలో మార్పులే ఆరోగ్యానికి చుక్కాని...



డా॥ అగస్టిన్ రాజ్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సాధారణ వ్యాధుల చికిత్సా విభాగం

**ప్ర : డాక్టరు గారు నా వయస్సు 45 సంవత్సరాలు, వృత్తిరీత్యా నేను టైలర్ని, ఈ మధ్య నాకు బొజ్జ వస్తుంది, నా ఆహారపు అలవాట్లు ఇదివరకు లాగానే ఉన్నాయి, అప్పుడు లేనిది ఇప్పుడు ఎందుకు వస్తుంది కొంచెం వివరిస్తారా?**

ఆర్. శకుంతల, బాలాజీ నగర్, నెల్లూరు

జ : వయస్సు మీద పడుతున్న కొద్దీ పొట్ట పెరగడం సహజమే. పురుషులు పెద్దగా పట్టించుకోకపోవచ్చు గానీ ఇది ఎంతో మంది స్త్రీలకు పెద్ద సమస్యగానే పరిణమిస్తుంది. శరీరాకృతినే మార్చేసి మరింత వయస్సు ముదిరినట్లు చేస్తుంది. మరి ఇది అందానికే కాదు ఆరోగ్యానికీ చేటు కలిగిస్తుంది. శరీరంలోని మిగతా భాగల్లోని కొవ్వు కన్నా, పొట్ట మీద పేరుకునే కొవ్వు చాలా ప్రమాదకరమైనదని మీకు తెలుసా ? ఇది గుండె జబ్బులు, మధుమేహం, కొన్ని రకాల క్యాన్సర్లు రావటానికి దోహదం చేస్తుంది. అలాగని బాధపడుతూ కూర్చోకుండా జీవనశైలిలో మార్పులు చేసుకోవడంతోపాటు కొన్ని రకాల వ్యాయామాలు చేయటంతో దీనిని తగ్గించుకునే ప్రయత్నం చేయవచ్చు.

**ప్ర : ఎందుకు వస్తుంది?**

జ : వయసు పెరుగుతున్న కొద్దీ జీవక్రియలు మందగిస్తుంటాయి, దీంతో శరీరంలో కొవ్వు మోతాదు నెమ్మదిగా పెరుగుతూ వస్తుంది, పురుషులలో కన్నా స్త్రీలలోనే ఇది ఎక్కువ మెనోపాజ్ అనంతరం చేతులు, కాళ్లు, తొడల వద్ద కొవ్వు తగ్గిపోతూ పొట్ట దగ్గర పేరుకుపోవడం ప్రారంభిస్తుంది. కడుపుని పట్టుకున్నపుడు చర్మం కింద చేతికి తగిలే కొవ్వు కన్నా, లోపల అవయవాల చూట్టూ పేరుకునే కొవ్వు ఇంకా ప్రమాదకరం. ఇది వంశ పారంపర్యంగానూ రావచ్చు. ముట్లుడిగిన తర్వాత కలిగే హార్మోన్ల మార్పు కూడా దీనికి దోహదం చేస్తుంది. బరువు పెరగకుండా బొజ్జ పెరుగుతున్నా ప్రమాదకరమే.

**ప్ర : తగ్గించుకునేదెలా?**

జ : కొన్ని రకాల వ్యాయామాలు, ఆహారంలో మార్పులతో పొట్టను తగ్గించుకోవచ్చు.

**వ్యాయామం :** బొజ్జను తగ్గించుకోవడానికి రోజూ వ్యాయామం చేయటం అన్నింటికన్నా ఉత్తమమైన మార్గం. దీంతో బరువుతోపాటు పొట్టకూడా తగ్గుతూ వస్తుంది. అయితే ఎంతసేపు ఏఏ రకాల వ్యాయామాలు చేయాలన్నది వారి శారీరక శ్రమ, పనులను బట్టి ఆధారపడి ఉంటుంది, ఎవరికి ఏది అవసరమో వైద్యుల సలహా మేరకు నిర్ణయించుకోవాలి.

# సాగతీత ధోరణి వద్దు.... తక్షణ స్పందనే కంటిచూపుకు ముద్దు

తెలుసుకుందాం..!



డా॥ కుమార్ అమృత్
ఆప్తమాలజిస్ట్
నారాయణ హాస్పిటల్

గ్లకోమా వ్యాధిని నీటికాసుల వ్యాధి, నల్ల ముత్యం అని సాధారణ పరిభాషలో వ్యవహరిస్తుంటారు. కంటిపాప వద్ద స్రావాల ప్రసరణలో అడ్డంకులు ఏర్పడి కంటి నరం వద్ద ఒత్తిడి అధికమై అది బలహీనపడుతుంది. ఫలితంగా దృష్టిక్షేత్రం తగ్గడం ఆరంభమై నెమ్మదిగా సంపూర్ణ అంధత్వం ఏర్పడుతుంది.


## గ్లకోమా గురించి నాలుగు ప్రధానాంశాలు

**1. అంధత్వానికి ముఖ్య కారణం:** అంధత్వం కలగడానికి కారణమయ్యే అంశాల్లో గ్లకోమా ముఖ్యమైనది. గ్లకోమాకు చికిత్స చేయకుండా వదిలేస్తే సంపూర్ణ అంధత్వం ఏర్పడుతుంది. గ్లకోమాతో బాధపడుతూ, చికిత్స తీసుకున్నప్పటికీ సుమారు 10 శాతం మంది దృష్టి కోల్పోవడం జరుగుతుంటుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లకోమాను అంధత్వం కలగడానికి రెండవ అతి పెద్ద కారణంగా పేర్కొంది.

**2. ప్రతిఒక్కరికీ గ్లకోమా రావచ్చు:** వయస్సుతో సంబంధం లేకుండా అతి చిన్న ప్రాయంలోని పిల్లల నుంచి వృద్ధుల వరకూ ఎవరైనా ఈ వ్యాధికి గురయ్యే అవకాశం ఉంది. కాగా, వృద్ధులలో ఈ వ్యాధి సోకే అవకాశాలు అధికంగా ఉంటాయి. పిల్లలలో ఈ వ్యాధి పుట్టుకతోనే ఉంటుంది. మధ్య వయస్కుల్లోనూ ఈ వ్యాధి కనిపించే అవకాశాలు ఎక్కువ.

**3. ముందస్తు లక్షణాలేవీ కనిపించకపోవచ్చు :** గ్లకోమాకు గురవుతున్నారని ముందుగా హెచ్చరించడానికి అవసరమైన వ్యాధి లక్షణాలు ఏమీ దీనిలో కనిపించవు. అత్యంత సాధారణంగా కనిపించే ఓపెన్ యాంగిల్ గ్లకోమా అనే రకంలో ఎలాంటి వ్యాధి లక్షణాలు కనిపించవు. కంటిలో ఒత్తిడి పెరిగినప్పటికీ నొప్పి ఉండకపోవచ్చు.

**4. గ్లకోమా పలు రకాల చికిత్సలు :** దీనిని పూర్తిగా నయం చేయడం కానీ, కోల్పోయిన దృష్టి మళ్లీ వచ్చేలా చేయడం కానీ సాధ్యం కాదు. అయితే మందులతో కానీ, శస్త్రచికిత్సతో కానీ, లేద ఈ రెండింటి అనుసంధానంతో కానీ ఈ వ్యాధి కారణంగా దృష్టి మరింతగా కోల్పోకుండా చేయవచ్చు. గ్లకోమా దీర్ఘకాలిక వ్యాధి కనుక జీవితాంతం దీనిని పరీక్షించుకుంటూ ఉండాలి. దృష్టి కోల్పోకుండా కాపాడుకోవడానికి వ్యాధి నిర్ధారణే




తొలిమెట్టు. కంటి చివరి భాగం నుంచి కానీ, ఇరుప్రక్కలా కానీ వస్తువులు/దృశ్యాలు కనిపించకపోవచ్చు. అయితే ఇటువంటి పరిస్థితిని బాధితులు తమ తలను పక్కకు తిప్పి చూడటం ద్వారా సరిచేసుకుంటూ ఉంటారు తప్ప తమ దృష్టి క్షేత్రానికి ఏదో సమస్య ఉత్పన్నమవుతుందని గ్రహించలేరు. ప్రత్యేకించి దృష్టిలోపం ఏర్పడినట్లు తెలిసే వరకూ బాధితులు ఈ సమస్య గురించి తెలుసుకోలేరు. గ్లకోమా ఉందా? అనే విషయాన్ని నిర్ధారించుకోవడానికి నేత్ర వైద్యులను సంప్రదించడం అవసరం.

## ప్రాథమిక అవగాహన :

కంటి ఆకృతిని పరిరక్షించడానికి కంటిలో ఒకరకమైన ద్రవం ఉత్పత్తి అవుతూ ఉంటుంది. దాన్నే 'యాక్వస్ హ్యూమర్' అంటారు. ఇది నిత్యం ఉత్పత్తి అయ్యే క్రమంలో కొత్త ద్రవం ఉత్పత్తి అయిన కొద్దీ పాతది బయటకు వెళ్తూ ఉంటుంది. ఒక వేళ ఇది బయటకు వెళ్లడంలో ఏదైనా అడ్డుపడితే అప్పుడు కంటి నరంపై ఒత్తిడి క్రమంగా పెరుగుతుంటుంది. ఇలా ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ నరం దెబ్బతింటుంది. అలా దెబ్బతినడం వలన వచ్చే ప్రమాదాన్ని 'గ్లకోమా' అంటారు.

మనం నేరుగానే కాదు పక్కలకు కూడా చూడగలం. దీన్నే ఫీల్డ్ ఆఫ్ విజన్ లేదా విజువల్ ఫీల్డ్ అంటారు. మనమిలా పక్కగా చూడగల విస్తృతి, సామర్థ్యం గ్లకోమా వ్యాధి వల్ల క్రమంగా తగ్గుతూ ఉంటుంది. ఇది ఒక రోజులో జరిగేది కాదు. అందుకే తమ చూపు తగ్గిపోవడాన్ని చాలామంది చాలాకాలం వరకు గమనించలేరు.

## గ్లకోమాలో రకాలు :

1. ప్రైమరీ గ్లకోమా 2. సెకండరీ గ్లకోమా 3. కంజెనిటల్ గ్లకోమా/పీడియాట్రిక్ గ్లకోమా

**1. ప్రైమరీ గ్లకోమా :** నిర్దిష్టమైన కారణం ఏదీ లేకుండా ఈ వ్యాధి కనిపిస్తే దాన్ని ప్రైమరీ గ్లకోమా అంటారు. ఇందులోనూ మళ్లీ ఓపెన్ యాంగిల్ గ్లకోమా (పీఓఏజీ) అని, క్లోజ్డ్ యాంగిల్ గ్లకోమా (పీసీఏజీ) అని రెండు రకాలున్నాయి. ప్రైమరీ ఓపెన్ యాంగిల్ గ్లకోమాలో యాక్వస్ హ్యూమర్ ద్రవం చాలా నెమ్మదిగా బయటకు వెళ్తుంది. అందువల్ల అంధత్వం కూడా చాలా నెమ్మదిగా వస్తుంది. అందుకే దీన్ని ఇంగ్లీష్‌లో నిశ్శబ్దంగా చూపును దెబ్బతీసే దొంగ (స్నీక్ థీఫ్ ఆఫ్ ది సైట్) గా చెబుతుంటారు. క్లోజ్డ్ యాంగిల్ గ్లకోమాలో కంటి ముందు ఉండే 'యాంగిల్' భాగం అకస్మాత్తుగా సన్నబడిపోతుంది. లేదా మూసుకుపోతుంది. దాంతో యాక్వస్ బయటకు ప్రవహించడానికి అవకాశం లేక కంటినరం పై ఒత్తిడి అకస్మాత్తుగా పెరుగుతుంది. ఈ తరహా కేసుల్లో నొప్పి, కన్ను ఎర్రబారడంతోపాటు చూపును కాస్త వేగంగా కోల్పోతారు.

**2. సెకండరీ గ్లకోమా :** ఈ తరహా గ్లకోమా కంటికి దెబ్బతగలడం (ట్రామా), కంటి కటకం (లెన్స్) దెబ్బతినడం, కంటిలో ఇన్ఫెక్షన్స్ వంటి కారణాల వలన వస్తుంది.

**3. కంజెనిటల్ గ్లకోమా :** ఇది చిన్నపిల్లల్లో వచ్చే గ్లకోమా, కొంత మందిలో పుట్టుకతోనే కంటిలో ఉండే యాక్వస్ ద్రవం బయటకు ప్రవహించదు. దాంతో కనుగుడ్డు మామూలు కంటే పెద్దదిగా ఉంటుంది. దీన్నే బూఫ్తాల్మస్ అంటారు. ఈ జబ్బు ఉన్న పిల్లల్లో కంటి నుంచి నీరు కారుతూ ఉంటుంది. పిల్లలు కాంతిని చూడలేరు. ఈ పరిస్థితిని ఫోటోఫోబియా అంటారు.

ప్రమాదకరాంశాలు: ప్రతిఒక్కరూ గ్లకోమాకు గురయ్యే అవకాశాలు ఉన్నప్పటికీ, కొన్ని అంశాలు ఈ వ్యాధి సోకడానికి హేతువులవుతాయి. వాటిలో ముఖ్యమైనవి ఏమిటంటే 40 సంవత్సరములు వయస్సు దాటిన వారు, కుటుంబ సభ్యులలో ఎవరికైనా గ్లకోమా వ్యాధి ఉన్నట్లయితే, దగ్గరి చూపు కోసం వాడుతున్న కళ్లద్దాల నెంబరు తరచూ పెరుగుతూ ఉన్నట్లయితే, తరచుగా తలనొప్పి వస్తుండటం, దృష్టిక్షేత్రంలో లోపాలు ఏర్పడటం, మధుమేహంతో బాధపడేవారు, ధూమపానం చేసేవారు, కంటికి బలమైన గాయం తగలడం, అధిక రక్తపోటు, కార్నియా మధ్యభాగం 0.5 మి.మీ కంటే తక్కువ దళసరి కలిగి ఉండటం. మొదలైన అంశాలు గ్లకోమా సోకడానికి ప్రమాదకరాంశాలుగా పరిగణిస్తాయి. ఈ అంశాల్లో ఏమైనా ఉన్నట్లు అనిపిస్తే వెంటనే నేత్ర వైద్యులను సంప్రదించాలి.

## పరీక్షలు :

గ్లకోమా అని అనుమానం కలిగినప్పుడు వైద్యులు కొన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తారు. అవి కంటి ఒత్తిడిని నమోదు చేయడం, కంటి నాడి పరీక్ష, దృష్టిక్షేత్ర పరీక్ష, ప్రత్యేకమైన లెన్స్ సహాయంతో గొనియోస్కోపీ పరీక్ష.

## గ్లకోమా రకాలు : చికిత్స

## ఓపెన్ యాంగిల్ గ్లకోమా :

కంటిలో ఒత్తిడి పెరిగి కంటి నాడి నెమ్మదిగా దెబ్బతినడం వల్ల దృష్టి క్షేత్రం నెమ్మదిగా కుంచించుకుంటూ చివరకు శాశ్వత అంధత్వం ప్రాప్తిస్తుంది. వీరికి లేజర్ లేదా శస్త్రచికిత్స ద్వారా కంటిలోని ఒత్తిడిని తగ్గించడం ద్వారా వ్యాధిని నియంత్రించవచ్చు.

## క్లోజ్డ్ యాంగిల్ గ్లకోమా :

ఈ సమస్యలో ఓపెన్ యాంగిల్ గ్లకోమా మాదిరిగా నెమ్మదిగా కాకుండా అకస్మాత్తుగా కంటిలో ఒత్తిడి పెరగడం వలన కన్ను నొప్పితో ఎర్రబడుతుంది. వాంతులు, తలనొప్పి మొదలైన లక్షణాలు కూడా ఉంటాయి. వీరికి అత్యవసర చికిత్స అవసరమవుతుంది. కంటిలోని ఒత్తిడిని తగ్గించి, లేజర్ ద్వారా ఆపరేషన్ చేస్తే కొద్దిగా దృష్టి నిలబడే అవకాశం ఉంటుంది. ముందు జాగ్రత్త చర్యగా పక్క కంటికి కూడా చికిత్స చేస్తారు.

## చికిత్స :

**1. వైద్య చికిత్స :** కంట్లో చుక్కల మందులు వేయడం, (ఈ చుక్కల మందులు జీవితాంతం వాడాలి), 2. లేజర్ చికిత్స : కొన్ని రకాల గ్లకోమాలకు మాత్రమే ఈ చికిత్స ఉపయోగపడుతుంది. 3. శస్త్రచికిత్స : పై పద్ధతుల వలన కంటిలోని ఒత్తిడి (ఇంట్రా ఆక్యులార్ ప్రెషర్) నియంత్రణలోకి రాకపోతే శస్త్రచికిత్స అవసరమవుతుంది.

ఈ చికిత్సల ద్వారా కంటిలో ఉండే యాక్వస్ ద్రవం ఒత్తిడిని స్థిరంగా ఉంచడం వలన ఇకపై చూపు తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు. ఒకసారి గ్లకోమా ఉన్నట్లు తెలుసుకున్న తర్వాత ఆ రోగులు జీవితకాలం పాటు క్రమం తప్పకుండా కంటి వైద్య నిపుణుడితో ఫాలో-అప్‌లో ఉండటం, వారు సూచించినట్లుగా పరీక్షలను క్రమం తప్పకుండా చేయిస్తూ ఉండటం అవసరం. ఆ పరీక్షల్లో వచ్చిన ఫలితాలను బట్టి తీసుకునే చికిత్స క్రమాన్ని డాక్టర్లు నిర్ణయిస్తుంటారు. మందులను మారుస్తుంటారు.

# వైద్య ఆచార్య



| | |
|---|---|
| పేరు | : డా॥ జి.పి. విజ్ఞాన్ కుమార్ |
| స్వస్థలం | : కావలి, నెల్లూరు జిల్లా. |
| ఎంబీబీఎస్ | : కర్నూల్ మెడికల్ కాలేజ్, కర్నూలు (1996-2002) |
| ఎం.డి | : ఆంధ్ర మెడికల్ కాలేజ్, విశాఖపట్నం (2004-2007) |
| అనుభవం | : అసిస్టెంట్ ప్రొఫెసరగా, అసోసియేట్ ప్రొఫెసర్‌గా, ప్రొఫెసర్ గా మొత్తం 11 సంవత్సరములు. |
| ప్రస్తుతం | : నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ లోని రెస్పిరేటరీ మెడిసిన్ విభాగాధిపతి. |
| ఎగ్జామినర్ | : ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, లోని వివిధ విశ్వవిద్యాలయాలు |
| సమర్పణ | : 5 అంతర్జాతీయ పబ్లికేషన్స్, 2 జాతీయ పబ్లికేషన్స్ |
| సభ్యత్వం | : American Thorasic Society (ATS)<br>European Respiratory Society (ERS)<br>Indian Thorasic Society (ATS)<br>Indian Medical Association (IMA)<br>Asian Pacific Society of Respiratory (APSR)<br>లలో జీవితకాల సభ్యులు |
| నినాదం | : "సేవాధృక్పధం" |





